


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 11TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 282 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 11 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 282 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సంక్రాంతికి మరిన్ని స్పెషల్ రైళు



## హైదరాబాద్ పవర్‌ఫుల్!

### విద్యుత్ వినియోగంలో మహా నగరాల్లో టాప్
### కేంద్ర విద్యుత్ సంస్థ గణాంకాల్లో వెల్లడి



**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
హైదరాబాద్ మహానగరం విద్యుత్ వినియోగం, డిమాండ్‌లో రారాజు కానుంది. 2025-26, 2026-27, 2027-28 ఆర్థిక సంవత్సరాల్లో దేశంలోని అన్ని మహా నగరాలను దాటేయనుంది. ఈ మేరకు 20వ ఎలక్ట్రిక్ పవర్ సర్వే ఆఫ్ ఇండియా ఫలితాలను కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) వెలువరించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ-150 డివిజన్లు) ఉన్న ప్రాంతం పరిగణనలోకి తీసుకొని ఈ లెక్కలు వేశారు. దీని ప్రకారం బెంగళూర్, చెన్నయ్, కోల్‌కతా, ముంబైలను హైదరాబాద్ దాటేసింది. 2025-26లో ముంబై డిమాండ్ 4937 మెగావాట్లు కాగా... అదే హైదరాబాద్ డిమాండ్ 4667 మెగావాట్లు. ఇక 2026-27లో ముంబై డిమాండ్ 5153 మెగావాట్లు కాగా... హైదరాబాద్ డిమాండ్ 5154 మెగావాట్లు. ఇక 2027-28లో ముంబై డిమాండ్ 5396 మెగావాట్లు కాగా... హైదరాబాద్‌లో విద్యుత్ పీక్ లోడ్ 5682 మెగావాట్లుగా ఉంటుందని గుర్తు చేసింది. కాగా, 2025-26లో హైదరాబాద్ విద్యుత్ అవసరాలకు 28,419 మిలియన్ యూనిట్ల కరెంట్ అవసరం

## ఇంకా కసి తీరకపోతే నాకు విషమిచ్చి చంపండి

- మానసికంగా వేధించడం ఎందుకు!?
- తప్పుడు ప్రసారాలపై కోమటిరెడ్డి ఫైర్
- రాజకీయమే తప్ప
- నాకు వేరే ఉద్దేశాల్లేవ్
- సర్కార్‌ను అప్రదిష్టపాలు చేసేందుకే..
- మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆక్రోశం
- 20 రోజుల్లోనే చర్యలని స్పష్టీకరణ
- టికెట్ల ధర పెంపునకు సంతకం
- చేయలేదన్న మంత్రి



**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
: "నా కుమారుడు ప్రతీక్ మృతితోనే సగం కుంగిపోయా. అయినా.. ఆ బాధ నుంచి తేరుకుని, ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాల్లో ఉంటున్నా. అంతేతప్ప.. నాకు వేరే ఉద్దేశాలు లేవు. నాకు రాజకీయమే తప్ప.. వ్యాపారాలు లేవు. ప్రతీక్ ఫౌండేషన్ పేరుమీద పేదలకు సాయం చేస్తున్నా. కానీ, కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాల్లో ఇటీవల ఇష్టమొచ్చినట్టు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన వ్యక్తిని. నాపై తప్పుడు ప్రసారాలు చేసే వారికి ఇంకా కసి తీరకపోతే.. నాకు విషం ఇచ్చి చంపండి. అంతేగానీ, మానసికంగా వేధించడం ఎందుకు!? నాలాంటి వాడిని వేధించి మీరు సాధించేది ఏంటి!?" అంటూ రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్రస్థాయిలో ఆక్రోశం వ్యక్తం చేశారు.

## రేపే నింగిలోకి పీఎస్ఎల్వీ-62



**సూళ్లూరుపేట/తిరుమల, జనవరి 10:**
ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి సోమవారం ఉదయం 10.17 గంటలకు పీఎస్ఎల్వీ-62 రాకెట్‌ను ప్రయోగించనుంది. దీని ద్వారా అధునాతన భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎ?అబశ్రీశ్రీస-ఎన్1తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను రోదసిలోకి పంపనుంది. కొత్త ఏడాదిలో ఇస్రోకు ఇదే తొలి ప్రయోగం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్‌ను 22 గంటల ముందు అంటే.. ఆదివారం మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రారంభించనున్నారు. కౌంట్‌డౌన్ ముగియగానే సోమవారం ఉదయం 10.17 గంటలకు

## గర్భవతిని చేస్తే 10 లక్షలు

విఫలమైనా సగం డబ్బు ఖాయం అంటూ బిహార్‌లో కొత్త తరహా సైబర్ మోసాలు



## నేనొక సామాజిక వైద్యుడిని..

- వైద్య, అనుబంధ రంగాల్లో వేగంగా హైదరాబాద్ అభివృద్ధి.
- . ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం
- నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం
- సమాజం పట్ల బాధ్యతను వైద్యులు మర్చిపోకూడదు
- గుండె జబ్బుల నివారణలో భాగస్వాములవుదాం
- ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
'నేను ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వైద్యుడిని కాదు.. కానీ సమాజాన్ని తీర్చిదిద్దే సామాజిక వైద్యుడిని' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజారోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను మెరుగుపర్చుకోవడానికి వైద్యులతో కలిసి పనిచేస్తామని, ఆ దిశగా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్, ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 'ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్'లో సీఎం మాట్లాడారు. దేశం నలుమూలల నుంచే కాకుండా ఆగ్నేయాసియా దేశాలకు చెందిన 500 మందికిపైగా

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తాం

- -కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం ..
- -అక్రెడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం సరికాదు
- -ఏ కార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి
- -జీవో నంబరు 252లో మార్పులు చేస్తాం 814 జర్నలిస్టు సంఘాలతో పొంగులేటి భేటీ



## హరీశ్ రావు బాధపడాల్సిన పని లేదు

## పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట జిల్లా రద్దు చేయడం గురించి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. శనివారం హుస్నాబాద్లో మీడియాతో మాట్లాడుతూ, అసలు తాము సిద్ధిపేట జిల్లాను తొలగిస్తామని ఎక్కడా చెప్పలేదు అని స్పష్టం చేశారు. మంత్రికి అనుసరించి, గతంలో జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగలేదని, పలు జిల్లాల హద్దులు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మారతాయని చెప్పారు. అందుకే హరీశ్ రావు అంత బాధపడాల్సిన అవసరం లేదు అని పేర్కొన్నారు. అతనివి ఇంకా, జిల్లా విభజనలో ప్రతి నిర్ణయం ప్రజల అవసరాలను, సౌలభ్యాలను దృష్టిలో ఉంచి తీసుకోవడం జరుగుతుంది. (రాఅసఎఅజూవ్) ఎలాంటి ప్రభుత్వ నిర్ణయం తీసుకోబడుతున్నా, అది ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా ఉంటుంది అని వివరించారు.



# ఇంకా కసి తీరకపోతే నాకు విషమిచ్చి చంపండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్ధరాత్రి దాటాక బైక్‌పై వెళ్లారని, సీఎంవోలో మహిళ తిరుగుతోందని, ఇన్‌చార్జి మంత్రులపై కూడా ఆధారాల్లేని కథనాలను ఇటీవల ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాజాగా నల్లగొండ మంత్రిగా తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి వాటిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో వచ్చిన ఈ రకమైన కథనాలపై డీజీపీ శివధర్ రెడ్డితో మాట్లాడానని, వీటిని ఎవరు రాయిస్తున్నారనే దాంతోపాటు వివిధ కోణాల్లో విచారణ చేసి, నివేదిక ఇవ్వాలని కోరానని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారాన్ని 20 రోజుల్లో తేల్చి న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం, సీఎం, మంత్రులు, ఐఏఎ?అబశ్రీశ్రీసలపై కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై శనివారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజకీయ నాయకులుగా మాపై ఎలాంటి కథనాలు వచ్చినా తట్టుకోగలం. కానీ, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపైనా ఇష్టారీతిన ప్రసారం చేస్తున్నారు. పైగా మహిళా ఐఏఎ?అబశ్రీశ్రీసల మీద ఇష్టమొచ్చినట్టు కథనాలు ఇస్తున్నారు. ఇది ఎంతవరకూ సమంజసమో ఆయా సంస్థలే ఆత్మ విమర్శ చేసుకోవాలి.

మహిళా ఐఏఎ?అబశ్రీశ్రీసలు పని చేయకూడదా!? వాళ్లు ఉద్యోగాలు చేస్తే తప్పా!?" అంటూ ధ్వజమెత్తారు. మహిళా ఐఏఎ?అబశ్రీశ్రీసలపై ఇటువంటి ప్రచారాలను వారి కుటుంబాలు తట్టుకోగలవా అని నిలదీశారు. ఐఏఎస్/ ఐపీఎస్ కావాలంటే ఆషామాషీగా సాధ్యం కాదని, ఎంతో మేధావులైతేనే ఆ స్థాయికి రాగలుగుతారని, అలా కష్టపడి వచ్చిన అధికారుల పట్ల ఇష్టమొచ్చినట్టు ప్రచారం చేయడం సరి కాదని తప్పుబట్టారు. జిల్లాల్లో పనిచేసిన ఐఏఎ?అబశ్రీశ్రీసలు, మంత్రులపై తప్పుడు కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అందరికీ కుటుంబాలు ఉంటాయని, ఇలాంటి కథనాలతో మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు. "నాకు దేవుడు, ప్రజలపై చాలా నమ్మకం ఉంది. ఆ నమ్మకమే నన్ను 6 సార్లు ప్రజాప్రతినిధిగా గెలిపించింది. నా ఫోన్ నంబరు కొన్ని వేలమంది దగ్గరుంది. 24 గంటలూ నా పీఏ ఆ ఫోన్‌లో అందరికీ అందుబాటులో ఉంటాడు. నిజం చెప్పాలంటే, ఆ ఫోనే నన్ను గెలిపిస్తూ వస్తోంది. అలాంటిది నా ఫోన్‌ను ఇంట్లో వాళ్లు తీసుకున్నారని కూడా రాశారు. ఇది ఎంతవరకు సమంజసం" అని ప్రశ్నించారు. కాగా, జిల్లాల్లో పనిచేసే కలెక్టర్ల బదిలీల అంశం మంత్రుల పరిధిలో ఉండదని, పరిపాలనా సౌలభ్యానికి వీలుగా ముఖ్యమంత్రి ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని చెప్పారు. ఈ బదిలీలు మంత్రులకు తెలియకుండానే జరుగుతుంటాయన్నారు. ఒకచోట నుంచి మరోచోటికి బదిలీ అయిన అధికారుల గురించి కట్టుకథలు ప్రచారం చేయడంపై సదరు సంస్థలే ఆలోచించుకోవాలన్నారు. ఇలాంటి కథనాలను వ్యూస్ కోసం ప్రసారం చేయకూడదని, రేటింగ్‌ల కోసం ఆరాటపడకూడదని హితవు పలికారు. "నాకు దేవుడిపై నమ్మకం ఉంది. నేను తప్పు చేస్తే ఆ దేవుడు నన్నే శిక్షిస్తాడు. ఒకవేళ వాళు తప్పు చేస్తే వాళ్లనే శిక్షిస్తాడు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఇలాంటి కథనాలతో ప్రభుత్వాన్ని అప్రదిష్ఠపాలు చేయాలని చూస్తున్నట్టుగా అనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. విలువలు దిగజారి మరీ మీడియా సంస్థలు కథనాలను ప్రసారం చేయడంపై విచారం వ్యక్తం చేశారు. పోలీసుల విచారణ పూర్తయ్యాక, అవసరమైతే అవాస్తవాలు, ఊహాజనిత కథనాలను ప్రసారం చేసిన సంస్థలపై దావా కూడా వేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు ఉంటాయన్నారు. తప్పుడు కథనాలను ఇకనైనా ఆపాలని విజ్ఞప్తి చేసిన మంత్రి.. జర్నలిజం పట్ల బా?ధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

### మహిళా ఐఏఎ?అబశ్రీశ్రీసపై అసత్య కథనాలు.. బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందే

### ఏఐఎస్ అధికారుల సంఘాల డిమాండ్

మహిళా ఐఏఎస్ అధికారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని మీడియా సంస్థలు చేసిన అసత్య ప్రచారాన్ని తెలంగాణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎ?అబశ్రీశ్రీఫఎస్ అధికారుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. అసత్య కథనాలు ప్రసారం చేసిన మీడియా సంస్థ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫాంలోని కంటెంట్‌ను తొలగించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన మీడియా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశాయి. అటువంటి అసత్య ప్రచారాలపై ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించాయి. మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్యగా ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణారావు, కార్యదర్శి జయేష్ రంజన్, ఐపీఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శివధర్ రెడ్డి, కార్యదర్శి విక్రం సింగ్ మాన్, ఐఎ?అబశ్రీశ్రీఫఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు రామలింగం, కార్యదర్శి ప్రియాంక వర్గీస్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. మహిళా అధికారులు చిత్తశుద్ధి, నిజాయితీ, మెరుగైన వృత్తి నైపుణ్యంతో సమాజం కోసం పని చేస్తున్నారని, ఇలాంటివారిపై దిగజారుడు కథనాలను ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

### సినిమా టికెట్ల ధరల పెంపు ఫైళ్లు నాకు పంపొద్దని చెప్పా

### ఆయా ఫైళ్లపై నేను సంతకాలు చేయట్లేదు

### సినీ కార్మికుల సంక్షేమమే నాకు ముఖ్యం: మంత్రి వెంకటరెడ్డి

"సినిమా టికెట్ల ధరల పెంపు ఫైళ్లను నాకు పంపొద్దని సినిమా వాళ్లకి గతంలోనే చెప్పా. వాటి కోసం నా దగ్గరకు రావద్దన్నా. ధరల పెంపు ఫైళ్లపై నేను సంతకాలు చేయడం లేదు. సినీ కార్మికుల సంక్షేమమే నాకు ముఖ్యం. పేద కళాకారుల విషయంపై మాత్రమే మాట్లాడతా. సినీ ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం లేదు" అని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. తాజాగా రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ సినిమాలకు పెంచిన టికెట్ ధరల విషయం తనకు తెలియదని స్పష్టం చేశారు. అసలు టికెట్ల ధరల పెంపు విషయంలో ఏం జరుగుతోందో కూడా తనకు తెలియదని తేల్చి చెప్పారు. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర చోటు చేసుకున్న ఘటనలో మహిళ మృతి చెందినప్పటి నుంచి బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు అంశంపై తాను మాట్లాడడం లేదన్నారు. ఆ ఘటన చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఘటనతో ఆస్పత్రిలో చేరిన బాలుడి చికిత్స కోసం సినిమా ప్రొడ్యూసర్ ఆ సమయంలో స్పందించకపోవడంతో.. తమ ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ.20 లక్షల చెక్ ఇచ్చానని చెప్పారు.

# హైదరాబాద్ పవర్‌ఫుల్!

ఉంటుందని లెక్కలు తీయగా... అదే ముంబైలో 27,693 మిలియన్ యూనిట్లుగా ఉంది. ఇక 2026-27లో హైదరాబాద్ విద్యుత్ అవసరాలకు 30,622 మిలియన్ యూనిట్లు అవసరం ఉంటుందని, అదే ముంబైకి ఈ కాలంలో 28,857 మిలియన్ యూనిట్లుగా అంచనా వేశారు. ఇక 2027-28లో ముంబైకి 30,200 మిలియన్ యూనిట్లు, హైదరాబాద్‌కు 32,913 మిలియన్ యూనిట్లు కావాల్సి ఉంటుందని గుర్తుచేసింది. ఇక బెంగుళూర్, చెన్నై, కోల్‌కతాలు హైదరాబాద్‌కు దారిదాపుల్లో కూడా లేవు. ఇక విద్యుత్ వినియోగంలో కూడా హైదరాబాద్ టాప్‌గా ఉంది. 2025-26 లో హైదరాబాద్ 25,896 మిలియన్ యూనిట్లుగా ఉండనుందని తెలిపింది. మరోవైపు.. దేశంలో వివిధ కేటగిరీల విద్యుత్ వినియోగం భారీగా పెరగనుందని గణాంకాలు చెబుతున్నాయి.

# రేపే నింగిలోకి పీఎస్‌ఎల్‌వీ-62

షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎ?అబశ్రీశ్రీసఎల్వీ-సీ62 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి ఎగరనుంది. కౌంట్‌డౌన్ ముందు ప్రయోగ వేదికపై ఉన్న రాకెట్‌కు తుది దశ పరీక్షలు నిర్వహించి, ప్రీ కౌంట్‌డౌన్ నిర్వహించారు. పీఎ?అబశ్రీశ్రీసఎల్వీ-సీ 62 ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శనివారం శాస్త్రవేత్తలతో కలిసి తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తీశ్వర స్వామిని, సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవారి పాదాల చెంత ఉపగ్రహం నమూనాను ఉంచి పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ప్రయోగించిన ఉపగ్రహాల్లో ఈవోఎ?అబశ్రీశ్రీస-ఎన్ 1 అత్యంత అధునాతనమైదని, వాతావరణ మార్పులు, పర్యావరణ పరిశోధన నిమిత్తం దీనిని కక్ష్యలోకి పంపుతున్నామన్నారు. దీంతో పాటు పంపే మిగతా 15 ఉపగ్రహాలనూ ధ్రువ కక్ష్యలోకి రాకెట్ ప్రవేశపెడుతుందన్నారు. వీటిలో 8 విదేశీ ఉపగ్రహాలున్నాయని పేర్కొన్నారు. వీటితో భారత్ నుంచి ఇప్పటి వరకు ప్రయోగించిన విదేశీ ఉపగ్రహాల సంఖ్య 442కి చేరుతుందని తెలిపారు.

# గర్భవతిని చేస్తే 10 లక్షలు

నవాదా(బిహార్), జనవరి 10: సైబర్ మోసం కొత్త పుంతలు తొక్కుతోంది. బిహార్‌లోని నవాదా కేంద్రంగా మొదలైన ఈ సైబర్ మోసంలో అనేక మంది భారీగానే సొమ్ములు పోగొట్టుకున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. పిల్లలు లేని మహిళలతో సెక్స్‌లో పాల్గొని గర్భవతిని చేస్తే రూ.10 లక్షలు ఇస్తామంటూ ఫేస్‌బుక్, వాట్సా?అబశ్రీశ్రీపలలో వస్తున్న ప్రకటనలు పూర్తి మోసపూరితమని ఎస్పీ అభినవ్ ధీమాన్ పేర్కొన్నారు. "ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ జాబ్, ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ సర్వీస్.. పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు వస్తున్నాయి. ఈ ఉద్యోగాలు కేవలం పురుషులకు మాత్రమే అని వాటిలో పేర్కొంటారు. భారీగా డబ్బులతో పాటు, మహిళలతో సెక్స్ చేసే అవకాశం వస్తుందంటూ ఆకర్షిస్తారు. సంతానం లేని మహిళలను గర్భవతులను చేస్తే రూ.10 లక్షలు వస్తాయని, ఒక వేళ గర్భవతి కాకున్నా సగం డబ్బులతో పాటు, 'సుఖం' దక్కుతుందంటూ ఆ ప్రకటనల్లో వివరిస్తారు. బాధితుడు ఒకసారి అంగీకరించాక.. రిజిస్ట్రేషన్ చార్జీలు, హోటల్ బుకింగ్స్, ఇతర ఖర్చుల కోసం అంటూ డబ్బులు పిండుతారు. బాధితుడు మోసాన్ని గ్రహించేలోగా భారీగానే కోల్పోతాడు. ఈ తరహా కేసులో నవాదాకు చెందిన రంజన్‌తోపాటు ఒక మైనర్‌ను కూడా అరెస్టు చేశాం' అని ఎస్పీ వివరించారు

# సంక్రాంతికి మరిన్ని స్పెషల్ రైళ్లు

సంక్రాంతి వేడుకల సమయానికి వస్తున్న అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే(ాశీబ్ష్రజవత్తీఖ్రశ్రీ ఉఖఅశ్రీఖ్మఎ) నేటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు అదనపు స్పెషల్ రైళ్లు నడపనుంది. ఈ అదనపు రైళ్లు ముఖ్యంగా హైదరాబాద్, సిర్పూర్, విజయవాడ మధ్య ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రత్యేక రైళ్లు మరియు ప్రయాణ తేదీలు:

న్ణ-సిర్పూర్ కాగజ్ నగర్ (07473): 11, 12
సిర్పూర్-న్ణ (07474): 10, 11
న్ణ-విజయవాడ (07475): 11, 12, 12, 18, 19
విజయవాడ-న్ణ (07476): 10, 11, 12, 17, 19
ప్రయాణికులకు సౌకర్యాలు మరియు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్
రైళ్లు అధిక భర్తీని ఎదుర్కొనేలా అడిషనల్ కోచ్‌లు జోడించబడతాయి. రైల్వే అధికారులు ప్రయాణికుల (ాశీబ్ష్రజవత్తీఖ్రశ్రీ ఉఖఅశ్రీఖ్మఎ)భద్రత, సమయపాలన, మరియు సహజ సౌకర్యాలు పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

ప్రస్తుత రద్దీని తీరుస్తూ అదనపు బుకింగ్ కౌంటర్లు మరియు ఆన్‌లైన్ రిజర్వేషన్లు అందుబాటులో ఉంటాయి.
స్టేషన్ల వద్ద సిగ్నేజ్, గైడ్స్, మరియు అధిక వ్యక్తుల కోసం సౌకర్యాలు ఏర్పాటు చేశారు.
ట్రైన్ సమయంలో ప్రయాణికుల కోసం నీరు, తినడానికి చిన్న సౌకర్యాలు మరియు తక్షణ సమాచారం అందించబడుతుంది.
భవిష్యత్తులో ప్రయాణికుల సౌలభ్యం కోసం మార్గదర్శకాలు
రైల్వే అధికారులు, ప్రతీ రైలు మార్గంలో సంక్రాంతి, ఉత్సవాల సమయాల్లో అదనపు రైళ్ల నిర్వహణ సాధారణ విధంగా కొనసాగిస్తామని తెలిపారు. భద్రతా కారణంగా ప్రయాణికులు ముందుగా టికెట్లు రిజర్వ్ చేసుకోవాలని, స్టేషన్ల వద్ద క్రమపద్ధతిగా ఉండాలని సూచించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తాం

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందిస్తామని, అందుకోసం కోర్టు అడ్డంకులు లేకుండా ఉండేలా విధానాన్ని రూపొందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీడియా అక్రెడిటేషన్ కార్డుల కోసం జారీ చేసిన జీవో నంబరు 252పై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల గురించి ప్రస్తావించగా.. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించిందని, జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి భూమిని కూడా అప్పగించామని చెప్పారు. అయితే సుప్రీంకోర్టు ఆ భూముల కేటాయింపు జీవోను రద్దు చేయాలని తీర్పునివ్వడంతో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య మళ్లీ మొదటికి వచ్చిందన్నారు. అయినా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీఎం రేవంత్ సూచనల మేరకు కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. ఇక జీవో నంబరు 252 గురించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అక్రెడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. గతంలో సుమారు 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఉంటే.. ఈ సారి ఆ సంఖ్య పెరుగుతున్నట్టు తెలిపారు. కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ మొదటివరుసలో ఉందని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను ఇచ్చేందుకు శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేశామన్నారు. అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం దేశవ్యాప్తంగా నియమ నిబంధనలను పరిశీలించడంలో భాగంగానే కొత్త కార్డుల మంజూరులో జాప్యం జరిగినట్టు తెలిపారు. అయితే మీడియా కార్డుకు, అక్రెడిటేషన్ కార్డుకు మధ్య వ్యత్యాసం లేదని, అక్రెడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతీ ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతుంని, ఇందులో అనుమానాలకు తావులేనది స్పష్టంచేశారు. అక్రెడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడంలేదని, ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పత్రికల సర్క్యులేషన్, ఇతర వివరాలను కచ్చితంగా సేకరిస్తామని, చార్టర్డ్ అకౌంటెంట్ సర్టిఫికెట్ల పరిశీలన కూడా చేస్తామన్నారు. దీంతో అసలైన పత్రికలు, పాత్రికేయులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మండలానికో విలేకరి ప్రాతిపదికన కాకుండా జనాభా వారీగా అక్రెడిటేషన్ కార్డులు మంజూరుచేస్తే ఎలా ఉంటుందన్న విషయంలోనూ ఆలోచన చేస్తున్నామని, దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని మంత్రి సూచించారు. అక్రెడిటేషన్ కమిటీలో ఉర్దూ సంఘాలకు అవకాశం కల్పిస్తామన్నారు. క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర పాత్రికేయులకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రెడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేకంగా కోటా కేటాయిస్తామని హామీనిచ్చారు. ఇక దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోనే డిజిటల్ మీడియా కార్డులిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంకతోపాటు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారని మంత్రి కార్యాలయం ప్రకటనలో తెలిపింది.

### జర్నలిస్టుల సంక్షేమానికి సర్కార్ కట్టుబడి ఉంది

తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ కమిటీ రూపొందించిన ప్రెస్‌క్లబ్ జర్నల్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ప్రతినెలా ప్రెస్‌క్లబ్ జర్నల్‌ను రూపొందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ వరికుప్పల తదితరులు పాల్గొన్నారు.

# నేనొక సామాజిక వైద్యుడిని..

కార్డియాలజిస్టులు హాజరైన ఈ సదస్సు హైదరాబాద్‌లో జరగడం గర్వకారణమని, తనకు సంతోషంగా ఉందని చెప్పారు. 'మీరంతా విజయం సాధించిన డాక్టర్లు. అయినా పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ సదస్సుకు వచ్చారని అభినందించారు. నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యమని పేర్కొన్నారు. వైద్యులను సమాజంలో ఒక ప్రత్యేక సమూహంగా పేర్కొంటూ వారిని ప్రాణాలు కాపాడేవారిగా తామంతా బలంగా నమ్ముతామని చెప్పారు. సమాజం పట్ల మీ బాధ్యతను ఎప్పటికీ మర్చిపోవద్దని డాక్టర్లకు సూచించారు. విజ్ఞానం, సాంకేతికత ప్రపంచాన్ని చాలావేగంగా మారుస్తున్నాయని, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతికతలతో ఆరోగ్య సంరక్షణ ముడిపడి ఉందన్నారు. 'అందుకే అత్యాధునిక పరిజ్ఞానం విషయంలో మిమ్మల్ని మీరు అప్‌గ్రేడ్ చేసుకోండి.. కానీ ప్రజల నాడిని పట్టుకోవడం మాత్రం మర్చిపోవద్ద'ని డాక్టర్లకు సూచించారు. ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో చాలామంది చనిపోతున్నారని, దీన్ని నివారించే మిషన్‌లో మనమంతా భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సీపీఆర్ ఎలా చేయాలో విద్యార్థులకు నేర్పించడానికి డాక్టర్లు స్వచ్ఛందంగా ముందుకొస్తే మన దేశంలో చాలామంది ప్రాణాలను కాపాడగలమని చెప్పారు. నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని డాక్టర్లను కోరారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే బెస్ట్‌గా పేరు తెచ్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఉత్తమ వైద్యుడిగా ఎదిగేందుకు ప్రయత్నించాలని ఆకాంక్షించారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. తుది ఓటర్ల జాబితాలో మునిగి తేలుతున్న అధికారులు పోలింగ్ స్టేషన్లు మ్యాపింగ్ చేస్తున్నారు. వార్డులు, డివిజన్ల వారీగా 2025 అక్టోబర్ 1వ తేదీ నాటి అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలను అనుసరించి రూపొందించిన ముసా యిదా ఓటర్ల జాబితాలను ఈ నెల ఒకటవ తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. 5వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన ఓటర్ల తుది జాబితాలను విడుదల చేయాల్సి ఉండగా, సవరణకు మరో రెండు రోజులు గడువు విధించారు. ఆ మేరకు జాబితాలను సవరించి ఈ నెల 12వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా, 16న ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను వెలువరిం చనున్నారు. ఈ తంతు పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్ సంక్రాంతి పండుగ తర్వాత విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి. షెడ్యూల్ విడుదలకు ముందే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. గతంలో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఎక్కడైతే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారో, అక్కడే ఈ ఎన్నికల్లో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ స్టేషన్ల స్థితిగతులు, వసతుల గురించి ఆరా తీస్తున్నారు. ప్రత్యామ్నాయంగా కూడా మరికొన్ని చోట్ల పరిశీలిస్తున్నారు. నామినేషన్ల కేంద్రాల పరిశీలన కూడా చేస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో అనుబంధంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో జాతరలు జరగనున్నాయి. ఈ జాతరలకు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున జాతర అయిన తర్వాతనే ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి.

### గుర్తులు ఖరారు చేసిన ఎన్నికల సంఘం..

మున్సిపల్ ఎన్నికలు పార్టీల గుర్తులపైనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల గుర్తులతోపాటు రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కోసం 75 గుర్తులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. జాతీయ గుర్తింపు పొందిన పార్టీల్లో అమ్ ఆద్మీ పార్టీ గుర్తు చీపురు, బహుజన సమాజ్ వాది పార్టీ ఏనుగు, భారతీయ జనతా పార్టీ కమలం, సీపీఐ గుర్తు సుత్తె కొడవలి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల్లో ఏఐఎంఐఎం పార్టీ గాలిపటం, భారత రాష్ట్ర సమితి గుర్తు కారు, తెలుగుదేశం పార్టీ సైకిల్, వైఎస్‌ఆర్‌సీపీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ పంఖా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు సింహం, సీపీఎం గుర్తు కంకి కొడవలి, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు, ఇండియన్ యూని యన్ ముస్లిం లీగ్ పార్టీ గుర్తు నిచ్చెన. ఇవేగాకుండా 77 రిజిష్టర్డు పార్టీలు ఉన్నాయి. కానీ శాశ్వత పార్టీ గుర్తులను కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించ లేదు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఆయా ఎన్నికల్లో సాధించాల్సిన ఓట్లను పొందలేక పోవడంతో ఆ పార్టీలకు శాశ్వత గుర్తులు కేటాయించలేదు. ఆయా పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల సమయంలో బీ ఫారాలు సమర్పిం చినా కూడా అక్షర మాలను అనుసరించి స్వతంత్రులకు కేటాయించే గుర్తులను కేటాయించారు. వాటిలో ఎయిర్ కండిషనర్, ఆపిల్, గాజులు, పండ్ల బుట్ట, బ్యాట్, బ్యాటరీ టార్చ్, బైనాక్యులర్స్, సీసా, బ్రెడ్, బకెట్, కెమెరా, క్యారమ్ బోర్డు, చెయిన్, కుర్చీ, చపాతీ రోలర్, కోటు, కొబ్బరి తోట, మంచం, కప్పు సాసర్, కటింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ మిషన్, డంబెల్స్, విద్యుత్ స్తంభం, కవర్, పిల్లనగ్రోవి, పుట్ బాల్, పుట్ బాల్ ఆటగాడు, గౌను, గరాటా, గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, గ్రామ్‌ఫోన్, ద్రాక్ష పండ్లు, పచ్చి మిరపకాయ, తోపుడు బండి, హెడ్ ఫోన్, హాకీ కర్ర బంతి, పనస పండు, బెండకాయ, పోస్టు డబ్బా, గొళ్లెం, లూడో, అగ్గి పెట్టె, మైక్, మూకుడు, ప్యాంటు, పెన్ డ్రైవ్, అనాస పండు, కుండ, ప్రెషర్ కుక్కర్, రిఫ్రిజిరేటర్, ఉంగరం, సెఫ్టీ పిన్, కుట్టు యంత్రం, కత్తెర, నౌక, సితార్, సాక్స్, సోఫా, స్పానర్, స్టెత స్కోప్, స్టూల్, స్విచ్ బోర్డు, టేబుల్, టెలిఫోన్, టూత్ బ్రష్, ట్రంపెట్, టైర్స్, వయోలిన్, వాల్ నట్, వాటర్ మెలోన్, బావి, ఈల, కిటికి, ఊలు మరియు సూది గుర్తులను కేటాయించారు. ఇందులో అభ్య ర్థులు తమకు ఇష్టమైనవి మూడు గుర్తులు సూచిస్తే, అక్షర మాలను బట్టి గుర్తులను కేటాయిస్తారు. వారి వరకు వచ్చే సరికి సూచించిన గుర్తులు ఎవరికి కేటాయించకుండా ఉంటే వాటిని కేటాయిస్తారని అధికారులు చెబుతున్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 2,500 రూపాయలు, ఇతరులకు 5 వేల రూపాయల నామినేషన్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీల్లో కౌన్సి లర్‌గా పోటీ చేసే అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు 1250 రూపాయలు, ఇతరులు 2,500 రూపాయలు నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులకు మున్సిపల్ ఎన్నికలపై కేటీఆర్ దిశా నిర్దేశం

### హాజరైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్):**
మున్సిపల్‌ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గాల ఇంఛార్జీలతో ఉమ్మడి జిల్లాల వారీగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొన్న వరంగల్, నిన్న కరీంనగర్, శనివారం నిజామాబాద్, ఖమ్మం జిల్లాల నాయకులతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ రెండేళ్ల పాలనా వైఫల్యాలు, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మునిసిపల్ ఎన్నికలలో గులాబీ జెండాను రెపరెపలాడించాల్సిందిగా పార్టీ నాయకులకు కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావులు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్,గుంటకండ్ల జగదీష్ రెడ్డి, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షుడు రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యేలు, భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జీ మానే రామకృష్ణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

## -ఎస్సై వెంకటేష్

**కాల్వ శ్రీరాంపూర్/జనవరి 10/ అక్షరం న్యూస్:**

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు సంక్రాంతి సందర్భంగా ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ దృష్ట్యా తెలంగాణ పోలీసు తరఫున కొన్ని ముఖ్యమైన సూచనలు, హెచ్చరికలు తెలియజేశారు చైనా మంజా వినియోగం నిషేధంచైనా మంజా నైలాన్ సింథటిక్ మంజా, గాజు లోహపు పొడి పూత ఉన్న తాడు విక్రయం, నిల్వ, రవాణా, వినియోగం పూర్తిగా అక్రమం మరియు శిక్షర్హం.ఈ మంజా వల్ల ద్విచక్ర వాహనదారులకు మెడ, ముఖం వద్ద తీవ్రమైన గాయాలు, ప్రాణనష్టం, పక్షులు మరియు జంతువులకు లోతైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి.పౌరులు కేవలం పత్తితో చేసిన సాంప్రదాయ దారాలను మాత్రమే ఉపయోగించాలి, రహదారులు, విద్యుత్ తీగలు, భరిదారుల సమీపంలో గాలిపటాలు ఎగరేయరాదు. చైనా మంజా అమ్మకం కొనుగోలునిల్వ రవాణా గమనించినవారు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కి ఫిర్యాదు చేయగలరు.పిల్లల అపహరణపై అప్రమత్తతపండుగ రోజుల్లో జనసమ్మర్దం, రద్దీ ప్రదేశాలలో పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా తల్లిదండ్రులు, సంరక్షకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. బస్ స్టాండ్లు, రైలు స్టేషన్లు, మార్కెట్‌లు, జాతరలు, గాలిపటాల మైదానాలు వంటి ప్రాంతాలలో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. పిల్లలకు అపరిచితుల నుంచి బహుమతులు, స్వీట్లు, లిఫ్ట్‌లు తీసుకోవద్దని, ఎవరి వెంటనైనా వెళ్లకూడదని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలనే అవగాహన ఇవ్వాలి.ఏదైనా పిల్లల అపహరణ అనుమానం, పిల్లలు కనిపించకపోవడం వంటి ఘటనలు వెంటనే 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. రహదారి భద్రతా నియమాలుద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాలలో ముందు సీటులో కూర్చున్న వారందరూ సీటు బెల్ట్ కట్టుకోవాలి.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరం; ఇటువంటి చర్యలకు భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు, జైలు శిక్షలు విధించబడతాయి.అతివేగం, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్‌తో మాట్లాడుకుంటూ వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యలు; వీటిపై ట్రాఫిక్ పోలీస్ కఠినంగా చర్యలు తీసుకుంటారు.వాహన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, =జ, ఇన్సూరెన్స్, ాఖజ) సరైనవిగా, సమయానికి నవీకరించబడినవిగా కలిగి ఉండాలి. ఆస్తి సంబంధిత నేరాలపై హెచ్చరికసంక్రాంతి సందర్భంగా ఇంటి వద్ద నుంచి బంధువుల ఇళ్లకు, పర్యటనలకు వెళ్లే సమయంలో అనేక ఇళ్లు ఖాళీగా ఉండడం వల్ల చోరీ, దొంగతనాలు, దొంగలు గమనించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఇంటిని లాక్ చేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, బయట గేట్లు బిగించి ఉన్నాయో లేదో మరోసారి తనిఖీ చేసుకోవాలి; విలువైన నగదు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సురక్షిత స్థలాల్లో, బ్యాంకు లాకర్‌లలో ఉంచడం మంచిది. ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, వాహనాలు, అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే స్థానిక బీట్ పోలీసు, షీటీమ్/పెట్రోలు కార్లకు సమాచారం ఇవ్వాలి. వాణిజ్య స్థాపనలు, గోల్డ్ షాపులు, ఫైనాన్స్ సంస్థలు




సీసీటీవీ , అలారమ్ వ్యవస్థలను నిలకడగా పనిచేసేలా చూసుకోవాలి; రాత్రి సమయంలో డబ్బు ఎక్కువగా నిలువ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పోలీసు విజ్ఞప్తిసంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షతంగా, చట్టబద్ధంగా జరుపుకొనేందుకు తెలంగాణ పోలీసు ప్రజలందరితో పాటుగా నిలిచివుంటుంది. చైనా మంజా వినియోగం, రహదారి ప్రమాదాలు, పిల్లల అపహరణ, ఆస్తి నష్టాలు వంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సమస్త ప్రజలకు విజ్ఞప్తి.అత్యవసర పరిస్థితుల్లో 100, ట్రాఫిక్ సంబంధిత సమస్యలకు ట్రాఫిక్ హెల్ప్‌లైన్, అలాగే అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, వాట్సాప్ నంబర్ల ద్వారా సమాచారం అందజేసి పోలీసు సేవలను వినియోగించుకోవలసిందిగా కోరడమైనది

# క్రిసెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

## – ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

**కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 10/ అక్షరం న్యూస్**

:మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్లా ఆయాజ్, సీఈవో తహబిలాల్, ఎం.డీ జమీర్, ఇప్పల పల్లి సర్పంచ్ జిన్నా రామచంద్రారెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శనంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని వారన్నారు.పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణ లో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. అందరూ సాంప్రదాయాలు సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు. తదనంతరం అతిథుల సన్మానం , ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారిలో ప్రథమ బహుమతి డి. సౌందర్య రూ 2000 ద్వితీయ బహుమతి టి. స్రవంతి శ్రీరాంపూర్ రూ 1500 తృతీయ బహుమతి ఇ. భాగ్య లక్ష్మి రూ 1000మూడు ప్రోత్సాహక బహుమతులు బి. శ్రావణి, కె. శిరీష, నిహారిక మరియు విద్యార్థుల విభాగలో ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు బహుమతులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్,వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఫర్జానా,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.పిల్లలు సంక్రాతి



పండుగను ప్రతిభించేల హరిదాసు, గోదా దేవి వేశాధారణ లతో,ముగ్గులు, గోబ్బేమ్మలు, గాలిపటాలు, కోడిపందాల నమూనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# నేడు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ రాక







## సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జనవరి 11న నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సభా స్థలాన్ని పరిశీలించారు.ఈ సభకు ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సభా వేదిక, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, భద్రత, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు.సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమర్థంగా చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ జల్దా అరుణ శ్రీతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కొప్పుల శంకర్ గట్ల రమేష్ సింహాచలం తిప్పారపు సుదర్శన్ కాల్వ లింగస్వామి ముస్తఫా, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పెద్దపల్లి టౌన్ జనవరి 10 అక్షరం న్యూస్**

గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ--ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ధనుర్మాసాన్ని పురస్కరించుకుని చిన్నారులు గోదాదేవి, ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వేషధారణ, గోదాదేవి ఆండాళ్ అమ్మల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ సందర్భంగా చిన్నారులు సంక్రాంతి పాటలకు చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే పిల్లలకు భోగిపళ్ళు పోసి, సూర్య భగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# గోదావరిఖనిలో నేడు మంత్రుల పర్యటన..

## డిప్యూటీ సీఎం తో పాటు ఇతర మంత్రుల రాక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

మేడారం జాతరకు వెళ్తూ గోదావరిఖనిలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పి శ్రీనివాస్ రెడ్డి సీతక్క సురేఖ పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు హాజరవుతున్నారు. హెలికాప్టర్ నుంచి వచ్చే మంత్రులు పోలీస్ కమిషనరేట్ హెలిపాడ్ లో దిగుతారు. అనంతరం గోదావరిఖనిలో జరిగే పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు పట్టాల పంపిణీలో పాల్గొంటారు.గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎగ్జిబిషన్ గ్రౌండ్) ప్రాంగణంలో రేపు నిర్వహించనున్న ప్రభుత్వ కార్యక్రమానికి మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో, జనవరి 11 (ఆదివారం) గోదావరిఖనిలో ట్రాఫిక్ మళ్లింపు అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ ట్రాఫిక్ మళ్లింపులకు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి:

గోదావరిఖని బస్ స్టాండ్‌కు వెళ్లే వాహనదారులు గాంధీ చౌక్ నుంచి న్యూ అశోక్ టాకీస్ మీదుగా, జీఎం కార్యాలయం ముందుగా ప్రయాణించి ఆర్టీసీ బస్ స్టేషన్‌కు చేరుకోవాలని సూచించారు.

ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్‌కు వచ్చే వాహనాలు కూడా జీఎం కార్యాలయం మార్గంగానే వెళ్లాలని తెలిపారు.మార్కండేయ కాలనీ నుంచి గాంధీ చౌక్‌కు వెళ్లే వాహనదారులు మున్సిపల్ కార్యాలయం మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ ద్వారా గాంధీ చౌక్‌కు వెళ్లాలని, లేదా అశోక్ నగర్ నుంచి రీగల్ సెంటర్ మీదుగా గాంధీ చౌక్‌కు చేరుకోవాలని సూచించారు.

ప్రభుత్వ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ప్రజలు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని కోరారు.

# స్నేహితుల చొరవతో అయిడపు శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం..!

## మృతుడి కుటుంబానికి సంధ్యారాణి – పోచం చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు ..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లింగాపూర్ గ్రామానికి చెందిన అయిడపు శ్రీకాంత్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సంఘటన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

శ్రీకాంత్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందిన వారి స్నేహితులు అందరూ కలిసి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి, ఆ మొత్తాన్ని శనివారం బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి – పోచం దంపతుల చేతుల మీదుగా శ్రీకాంత్ తల్లిదండ్రులకు 20000/– రూపాయలు అందజేశారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, చిన్న వయసులోనే కుమారుడిని కోల్పోయిన కుటుంబానికి ఇది తీరని లోటు అని, ఇలాంటి సమయంలో సమాజం మొత్తం వారి వెంటే ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్నేహితులు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని, ఇది ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఒరగంటి సురేష్,ఆర్కుటి తిరుపతి,ఆర్కుటి రమాకాంత్, గుండు సురేష్, కందుల సంతోష్,తిప్పని హరీష్,కందుల సంజీవ్,సంతోష్,చింతల స్వప్న తదితరులు పాల్గొన్నారు..

# మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తో సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో శనివారం క్యాంప్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం కన్నూరి సతీష్ పలువురు కీలక కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోలి వాడ సమ్మక్క--సరళమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. ఠాగూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం గోలీవాడ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క--సరళమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జాతర నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. భక్తులకు త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రహదారి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతరను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమ్మక్క--సరళమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గేట్ల శంకర్ రెడ్డి, తిరుపతి నాయక్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శబరిమల అయ్యప్ప స్వామి

# శోభాయాత్ర కు తెలంగాణ వాసుల ఎంపిక..





- ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు
- అలంగడ్ యోగం ట్రస్ట్ పోషకుడు డా.టివి పుల్లం రాజు...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

కేరళ రాష్ట్ర లోని శబరిమల అయ్యప్ప స్వామివారి ఆభరణాల శోభాయాత్ర కు అలంగడ్ యోగం ట్రస్ట్ యోగం పెట్ట పురప్పడ్ శోభాయాత్ర ఈనెల పదకొండవ తేదీ ఆదివారం అలువాలోని మణప్పురం మహాదేవుని ఆలయం నుండి ప్రారంభమై ఎరుమేలి పెటతుల్లి కి నాందిగా ఆలంగాడ్ యోగం పెట్టా కెటాల్ మీదుగా ఎరుమలీ చేరుకుంటుందని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి వి పుల్లం రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుండి 25 మంది సభ్యులను ఎంపిక చేసి ఆహ్వానం పంపినట్లు తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు కానుకలను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళు ఆచారాన్ని పెట్ట పురప్పడ్ అంటారు.అయ్యప్ప తండ్రి శివునికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలంగాడ్ యోగం ట్రస్ట్ అయ్యప్ప తల్లి అయిన విష్ణుమూర్తి ని మోహిని గా సూచిస్తూ అంబలపూజ యోగం తో పాటు పెట్ట తల్లల్ ఆచారాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.అయ్యప్ప ఆలంగాడ్ మరియు అంబలపూజ నుండి యోధుల సహాయంతో రాక్షస రాజు అయిన ఉదయనన్ ను ఓడించిన యుద్ధాన్ని పెట్టపురప్పడ్ గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం లో అలంగాడ్ యోగం సభ్యులు తెల్లని ధోతి ధరించి వీభూది చందనం పూసుకొని అయ్యప్ప చిహ్నం తో కూడిన గొలక ( శ్రీ ధర్మశాస్త యొక్క వెండి ప్రతిరూపం) నీలి రంగు జెండా ను తీసుకొని వెళతారు. ఈ ఊరేగింపు కు అంబలపూజ యోగం నాయకత్వం వహిస్తుంది. తరువాత ఆలంగాడ్ యోగం యుద్ధం లో జరిగిన సంఘటన క్రమాన్ని సూచిస్తుంది.అయ్యప్ప స్వామి పుట్టి పెరిగిన పందల రాజ్యం కుటుంబీకులు ద్వారా పెట్ట తుల్లల్ ఆచారాన్ని నిర్వహించడానికి అలంగాడ్ అంబలపూజ యోగాలు అధికారం పొందాయి. ఆలంగాడ్ యోగం యొక్క పెట్ట పురప్పుడు శబరిమల యాత్రలో ముఖ్యమైన భాగం.భక్తి మరియు యుద్ధ సాంప్రదాయాలాలను కలిగి యుద్ధం సూచిస్తూ అలంగాడ్ యోగం పేట పురప్పుడు శబరిమల యాత్రలో అంతర్ భాగం గా ఉంది.ఇది శబరిమల ప్రధాన ఆలయం తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి. ఇంతటి మహాత్కార్యంలో పాల్గొనే అవకాశం తెలంగాణ వాసులకు దక్కడం అదృష్టం అన్నారు.

# ఏజెన్సీ ప్రాంత దళితులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి ...

- రాబోయే ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో ఏజెన్సీలోని దళితులకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ కల్పించాలి..
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరం న్యూస్)

ఏజెన్సీ జీవితంలో నివసిస్తున్న దళితులు వెనుక బడిన వర్గాలకు త్వరలో రాబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయుటకు రాజ్యాంగబద్ధంగా దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో టీఎంహెచ్డీ కార్యాలయంలో దుప్పెల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని.మాట్లాడుతుతూ,భారతదేశ స్వతంత్రం అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కనిపించిన 15 శాతం రిజర్వేషన్లు ఏజెన్సీ ప్రాంతంలో అమలు జరగకపోవడం బాధాకరం అని ఆ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలకు నోచుకోక పోవడం వలన ఇంటి హక్కు భూమి హక్కు విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు కాక తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులు నష్టపోతున్నారని వాపోయారు.ఏజెన్సీ ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి రాబోవు ఎం పి టి సి జెడ్పిటిసి ఎన్నికల్లో దళితులకు రిజర్వేషన్ కల్పించి పోటీ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దండోరా పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీఎంహెచ్డీ నాయకులు కనకపుడి వీరస్వామి ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి మాదిగ, టీఎంహెచ్డీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనగంటి శ్రీను మాదిగ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ యువజన నాయకులు వెంకట్రావు మాదిగ బహుజన కులాల జేఏసీ నాయకులు దళితరత్న రాయల శ్రీనివాస్ బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, పిల్లిగుండ్ల ముత్తయ్య మాదిగ, జంగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- డిప్యూటీ సీఎంను కలిసిన జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు పై అవగాహన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ గజ్జెల్లి వెంకన్న, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు దినేష్, స్పాట్కాస్ తదితరులు ఉన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



రాజన్న సిరిసిల్ల: జనవరి -10 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు సాంప్రదాయానికి అద్దం పట్టేలా పండగ వాతావరణం కళ్ళకు కట్టినట్లు చూపించారు. వివిధ వేషాధారణలు ధరించి రంగురంగుల ముగ్గులను వేసి పండగను ఆనంద వాతావరణంలో జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రామారావు పార్థివ దేహానికి యాదవ సంఘం నాయకులు ఘన నివాళి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి పట్టణానికి చెందిన చిమట నాగేశ్వరరావు మృతి చెందారు . శనివారం ఈ విషయం తెలుసుకున్న జిల్లా యాదవ సంఘం నాయకులు ఆయన పార్దేవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ దూదిపాల. రాంబాబు యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగా సత్యనారాయణ రాష్ట్ర నాయకులు కాళంగి గురవయ్య దొడ్డాకుల గోపాల రావు నూతల కంటి పెద్దిరాజు అశ్వరావుపేట ఎమ్మార్వో చెన్ను వెంకటరామకృష్ణ సత్తుపల్లి పట్టణ యాదవ సంఘం అధ్యక్షు అధ్యక్షులు దూది పాల నరసింహారావు సత్తుపల్లి పట్టణ కార్యదర్శి జోనబోయిన రామకృష్ణ సత్తుపల్లి పట్టణనాయకులు జొనిబోయిన శ్రీనివాసరావుగారు రాగం శ్రీనివాసరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ...

- అన్న ప్రసాదమును వడ్డిస్తున్న.. మల్లారం సర్పంచ్ కటిక కిరణ్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా వారం రోజులు అన్నదాన కార్యక్రమంలో మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిరెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవ సందర్భంగా మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని స్పాన్సర్ చేసిన డిసి బెల్లంకొండ ఆంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ సందర్భంగా మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ మాట్లాడుతూ . తల్లాడ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. మరిన్ని సేవలు ప్రజలకు అందించి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసి వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, అయినాల రామలింగేశ్వరరావు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, తోట మురళి, తోట శ్రీనివాసరావు, జి బాలకృష్ణ, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, మల్లారం గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తడికమళ్ళ సంజీవరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన..

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడురెడ్డెం వీర మోహన్ రెడ్డి,
- తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తడికమళ్ళ సంజీవరావు శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి , తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు (చిన్నబ్బాయి) సంజీవరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి,పాస్టర్ సంఘసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘసాని శ్రీను ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షలను తీర్చే నేత తుమ్మల..నీరజ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

ప్రజల ఆకాంక్షలన్నీ తుమ్మల నాగేశ్వరరావు తీరుస్తున్నారు అని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగు తాగు నీటి వనరులతో పాటు రహదారులను అభివృద్ధి చేసిన ఘనుడని ఆమె కొనియాడారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇంటింటి పంపిణీ కార్యక్రమం జరిగింది. 17వ డివిజన్ లో శ్రీనివాస్ నగర్ ప్రారంభమైన కార్యక్రమం 32, 30, 34, 35, 36, డివిజనలలో జరిగింది. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధికారులతో పాటు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్లి కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కులు పంపిణీ చేసిన నీరజ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రజా ప్రభుత్వం ఆయా పథకాలను మంజూరు చేస్తుందన్నారు. తుమ్మల నాగేశ్వరావు ముందు చూపు ఉన్న నేత అని ఆమె కొనియాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు :- ధనాల రాధా, డి.సరస్వతి, ఎస్టీ సేల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్ ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, గూడెపు కన్నన్ ప్రసన్న కృష్ణ, మాజీ సుడా డైరెక్టర్ కోసూరి రమేష్ గౌడ్, మాజీ కార్పొరేట్ రుణావత్ రమాదేవి, కల్వకుంట గోపాల్, బూర్ల లక్ష్మీనారాయణ. ధనాల వెంకట రమణ,పతాని నరసింహారావు ఎస్ కె జహీర్,వనవాసం రవీందర్ రెడ్డి, ముత్యం కొండలు,పతాని నరసింహారావు, వెంకటేశ్వర్లు, వినయ్ నాయక్, శ్రీనివాస్, ఎస్ కె జానీ చావ భుజంగరావు దూదిపాల కోటేశ్వరరావు,డి. రవి నాయక్, దేవత దివ్య, యసబోయిన శ్రీశైలం, పత్తికొండ శీను, కలిమి భద్రయ్య,, సముద్రాల శీను బొమ్మ ఉదయ్,లక్కీ ఉపేందర్ సాధిశంకర్, ఉపేందర్, వాసి శెట్టి భరత్ చట్టు మంగా, అరవై పల్లి స్వాతి, మాజీ వార్డ్ కౌన్సిలర్:- బెదదమ్ సత్యం, కదలి పరబ్రహ్మం, సింగం అంజయ్య, 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు తోళ్ల రాకేష్ చంద్ర, నల్లపు శ్రీనివాస్, బొమ్మ గాని సైదులు, . బూరల కాశయ్య.అరుణ్ బూరేలా మనోజ్ .జిట్టబైన వీరభద్రం.సతీష్.. షేక్ అబ్బాస్. సోమయ్య. బొమ్మగాని సైదులు. పవన్. సుధాకర్. షేక్అబ్బాస్. సాత్విక్. సోమయ్య.రాంబాబు వెన్ను పండు బాలిన్ శ్రీనివాస్ బాలిన్ రమేష్,ఎస్కే జాకీర్, ఏనుగంటి శంకర్. పిల్లుట్ల వెంకన్న తూములూరి లక్ష్మీనరసింహా, రావు. మామిడాల మహేష్.. కన్నన్ శరవన్. మోహనచారి. శ్రీరాములు. మహేష్ రెడ్డి. రామకృష్ణ, వీరేష్ 46 డివిజన్ అధ్యక్షుడు ఎస్కే రజ్జి,,తుపాకుల మధు మహంకాళి మహేష్, తుపాకుల నాగేశ్వరరావు,రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## 11న రామగుండంలో మంత్రుల పర్యటన

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **మంత్రుల పర్యటన పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి జనవరి -10 అక్షరం న్యూస్;

జనవరి 11న రామగుండం నగరంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించ నున్నారని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 11న ఆదివారం ఉదయం 11.00 గంటలకు రామగుండం నగరంలో మంత్రులు పర్యటించి నగరం లోని వివిధ డివిజన్ లలో చేపట్టబోయే 80 కోట్ల 52 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా యు ఐ డి ఎఫ్ నిధులతో చేపట్టనున్న 88 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన నీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణ పనులు , రహదారులు ఉ భవనాల శాఖ ఆద్వర్యంలో చేపట్టనున్న రూ 6.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు.అనంతరం గోదావరి ఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని లబ్దిదారులకు ఇందిరమ్మ పథకం ఇండ్లు , పట్టాలు , రెండు పడక గదుల ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తారని, ఈ కార్యక్రమాల్లో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల రావు , పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీకృష్ణ , ఎం ఎల్ సి లు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , తానిపర్తి భాను ప్రసాద్ , ఎల్ . రమణ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొ పాల్గొంటారని , లబ్దిదారులు , ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి....సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి

- **పజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో సూచించారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 10 అక్షరం న్యూస్;

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్‌తో పాటు ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందనలు తెలిపారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన ప్రశంసిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నున్నా కృష్ణయ్యకు అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షల ఎల్ వోసీ

- **మంజూరు పత్రం అందజేసిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం:కల్లూరు మండలం, లోకవరం గ్రామానికి చెందిన నున్నా మణి భర్త నున్నా కృష్ణయ్య అత్యవసర వైద్య చికిత్స కోసం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో,టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు భాధితురాలు కు ఎల్ఓసి మంజూరు పత్రం టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని.. వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా కి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## త్రివేణి పాఠశాలలో సంక్రాంతి సందడి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమం భోగి మంటలు వేసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు రంగవల్లుల పోటీ నిర్వహించారు.

విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి, రంగులతో అలంకరించారు.విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు. అలాగే పిల్లలకు గాలి పటాలు ఎగరవేయడంలో పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి ...కేటీఆర్

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్..**
- **మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న .. మాజీ ఎంపీ నామ**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం మేరకు వచ్చే మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే ప్రక్రియకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన కేటీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, చంద్రావతి, హరిప్రియ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ లైబ్రరీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు ఇజ్జగాని సత్యం (నిప్పు), కుటుంబాన్ని పరామర్శించి, ఘన నివాళులర్పించిన..

- **తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెజండ్ల సాయి కుమార్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 /వైరా ( అక్షరం న్యూస్)

ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇజ్జగాని సత్యం (నిప్పు) కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి కీ××శే×× ఇజ్జగాని సత్యం (నిప్పు), చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెజండ్ల సాయి కుమార్ అనంతరం యూత్ కాంగ్రెస్ తరుపున వారి కుటుంబానికి 50000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఎప్పుడు ఆ కుటుంబానికి తోడుగా ఉంటుందని బరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బోదేపూడి రాజా, పల్లపు కొండలు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ జాన్ పాషా (గన్ను), బెల్లంకొండ సాయి తేజ, అయిలూరి తేజ రెడ్డి, ఏదునూరి శ్రీను(బుజ్జి), చీమల రాకేష్, తేజవత్ స్వామి, దినేష్, వంశీ, శేషి, పల్లపు గోపి, లక్కీ, స్టాలిన్, మున్నా, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో

# ఘనంగా 20 వ వార్షికోత్సవ వేడుకలు..





- **ఒక్కో మెట్టు ఎక్కుతూ 20 వసంతాల వేడుకలు జరుపుకున్న వాణి వివేకానంద విద్యాలయం..**
- **పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ చుండూరి కోటేశ్వరరావు మరియు వాణి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జనవరి 10 (అక్షరం న్యూస్)

వైరా నియోజక వర్గ కేంద్రం లో 20 సంవత్సరాల క్రితం భవిషత్ తరాలకు నాణ్యమైన విద్య నేర్పాలన్న సంకల్పం తో ప్రవేట్ స్థలాన్ని లీజు కు తీసుకుని రేకుల షెడ్లలో పాఠశాల గా అవతరించిన వాణి వివేకానంద విద్యాలయం అనేక ఆటుపోట్లను తట్టుకుని వైరా ప్రాంతం లో మేటి పాఠశాలల్లో ఒకటిగా ఎదిగి 20 వసంతాల ను దిగ్విజయంగా జరుపుకున్నది. శుక్రవారం రాత్రి పాఠశాల ఆవరణలో జరిగిన 20 వ వార్షికోత్సవ సభలో పాఠశాల ప్రిన్సిపాల్ చుందూరు వాణి పాఠశాల 20 సంవత్సరాల ప్రగతి నివేదికను క్లుప్తంగా వివరించారు. అనంతరం జరిగిన సభలో అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ విద్యా రంగం నేడు తీవ్రమైన పోటీ ని ఎదుర్కొంటుందని, పోటీలో నిలబడగల సత్తా ఉంటేనే మనగలిగిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రవేటు విద్యా సంస్థలు చాలా వరకు పోటీలో నిలవలేక ఆర్థికంగా నిలదొక్కుకోలేక కనుమరుగైన విషయం తెలియంది కాదన్నారు. అందుకు కారణం ప్రైవేట్ లోనే కార్పోరేట్ విద్యా సంస్థలు వెలసి చిన్న సంస్థలను మింగేస్తున్నాయని అన్నారు. ఏమైనా వాణి వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ చుందూరు వాణి,కరస్పాండెంట్ చుందూరు కోటేశ్వరరావు ల ఉక్కు సంకల్పమే ఆకర్షణీయమైన స్వంత భవనాలలో వందలాది మంది విద్యార్థుల తో, ఉత్తమ ర్యాంకులతో,నూటికి నూరు శాతం ఫలితాల సాధనతో వైరా ప్రాంత విద్యార్థుల తల్లి దండ్రుల మనసు గెలుచుకోవటమే 20 సంవత్సరాల వేడుకలను ప్రతిబింబిస్తున్నాయని వక్తలు అభినందించారు. సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మధు విద్యాలయ సంస్థల ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులు రంగా జనార్ధన్ రావు, లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు . అనంతరం పాఠశాల విద్యార్థులతో ప్రముఖ గాయని బేగం, డ్యాన్స్ మాస్టర్ వేల్పుల కిరణ్ , గౌతమ్, ఆర్కె, జుంజుపల్లి జనార్ధన్ , సాయికుమార్ ల సారధ్యం లో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళలసంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు ..





- **చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు**
- **ఐదో వార్డ్ లో ఉత్సాహంగా ముగ్గుల వేసిన మహిళలు..**
- **అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10/ వైరా (అక్షరం న్యూస్)

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐదో వార్డులో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని సందడి చేశారు. ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిలుగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు విచ్చేశారు గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లికలు నిలుస్తాయని రంగవల్లులు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను కూడా వెలికి తీస్తాయని అన్నారు సంస్కృతి సాంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ జాతీయ సమైక్యతను అనుసరిస్తూ మన సాంప్రదాయాలను గౌరవించు పోవడం కోసమే ఈ ముగ్గుల పోటీలుప్రతిసంవత్సరంనిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతిని పర్సా నందిని 3000 రూపాయలు ద్వితీయ బహుమతి జి లీలావతి 2000 రూపాయలు తృతీయ బహుమతి అనిత 1000 రూపాయల లను గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు 10 మందిమహిళలకుఅందించారు . ప్రోత్సాహక బహుమతులు కూడా అందించారు ఈ ముగ్గులు పోటీల్లో 53 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ బహుమతి ప్రధానోత్సవం లో క్లబ్ కోశాధికారి గద్దె నీరజ నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మిట్టపల్లి సత్యం బాబు వజ్జినే పల్లి చక్రవర్తి ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు మడిపల్లి కృష్ణ నల్లగొండ నానిమిట్టపల్లి సుధారాణి కొదుమూరు భాగ్యలక్ష్మి రాయల అన్నపూర్ణ బొగ్గవరపు సునీత న్యాయ నిర్నెతలుగా రంగా వాసవి రాయపూడి రజిని సుగ్గల మాధవి మిట్టపల్లి మహాలక్ష్మి నిర్వహించారు.

## మంత్రుల సభ నేపథ్యంలో

# గోదావరిఖనిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ కు ఐటీ శాఖ మంత్రివర్యులు, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ మార్కండేయ కాలనీ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ --ఎగ్జిట్ మార్గాలు, వి ఐ పి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు...

- **యూనివర్సల్ విద్యాలయం లో ఘనంగా సంక్రాంతి వేడుకలు...**
- **పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థినిలు..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనందభారతమైన పండగ అని, పంట చేతికొచ్చిన సంతోషాన్ని పంచుకునే ఈ పండగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహోత్తర సందర్భం. ప్రకృతిలో మన అనుబంధాన్ని గుర్తుచేసే పండుగగా సంక్రాంతి నిలుస్తుందని. ఈ పండగ మనకు కష్టపడే తత్వం, సహనం, ఐక్యత, వంటి విలువలను నేర్పుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి గడపటం పెద్దలను గౌరవించడం, చిన్నారులలో మంచి సంస్కారాలను పెంపొందించడం వంటి మంచి లక్షణాలు వంటి లక్షణాలు పండగ ద్వారా మనకు కనిపిస్తాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ వేడుకలలో టికే మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన జిఎం కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జిఎం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:

నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ ని శనివారం జీ.యం.కార్యాలయం నందు మాజీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కృష్ణవేణిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గోన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 1,116రూ.లు, ద్వితీయ బహుమతి 516/-, తృతీయ బహుమతి 316/- లతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులగా విచ్చేసిన కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి చే బహుమతి ప్రధానం చేయించడం జరిగింది. పాఠశాల నుండి జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ లో రాణించిన మొదటి మరియు రెండవ స్థానం సాధించిన విద్యార్థులను వేదిక పై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# విద్యా నగర్ కాలనీలో 4 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గత 2 సంవత్సరాలలో విద్యా నగర్ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు..
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైయిన్ ల నిర్మాణం చేపట్టామని, వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ కూడా గ్యాప్ లేకుండా పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో పర్యటించి 4 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలు విలువ గల 20 సిసి రోడ్లు, 13 సిసి డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. విద్యానగర్ కాలనీ ఏర్పడి 10 నుంచి 15 సంవత్సరాలు గడిచినా గత పాలకులు గంపెడు కాంక్రీట్ అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం గత 2 సంవత్సరాలలో 12 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేశామని అన్నారు. వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ ఖాళీ లేకుండా విద్యానగర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తామన్నారు. పేదలకు సంక్షేమం అందించడంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. గ్రామాలు, పట్టణాలలో మౌళిక వసతుల కల్పన, సాగు నీరు, త్రాగునీటి సరఫరా పనులు ప్రాధాన్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ4 కోట్ల రూపాయల విలువ గల 3.2 కిమి సిసి రోడ్లు, 1.5 కిలో మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం ఒకటవ డివిజన్ లో 9 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, సాచురేషన్ పద్ధతిలో డివిజన్ మొత్తం సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం..

- దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు..
- సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

## పోలీసుల సూచనలు..

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.

మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిదిచుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రగతిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:

సెంటినరీకాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి, పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు అదేవిధంగా సంక్రాంతి పండుగ విశిష్టతలో భాగంగా భోగి మంటలు వేసి వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి వారి సతీమణి స్వరూప హాజరై పిల్లలకు భోగిపల్ల స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో హిందువులంతా మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ముందుకెళ్లాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్




గోవర్ధన్ రావు, అధ్యాపక బృందం తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేతాజీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రాజన్న సిరిసిల్ల, జనవరి-10 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ యూత్ ఫెస్టివల్ మరియుసంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమెన్ ఎంపవర్మెంట్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బోనాల రోజా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం లో రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. విద్యార్థినులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించే విధంగా సంప్రదాయ విలువలను చాటే అందమైన ముగ్గులు వేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను అతిథులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికి తీస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. బోనాల రోజా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయకరమైన పండుగలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ముగ్గులతో తమ యొక్క కలలను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించి తమ జీవితాలలో ఉన్నతంగా స్థిరపడాలని ఆశిస్తున్నాను అన్నారు. అదేవిధంగా ఉమన్ ఎంపవర్మెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ డిగ్రీ కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్విధర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్మోహన్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన మిత్రులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు ఎర్రం శంకర్ వాళ్ల అల్లుడు కమాన్పూర్ గ్రామానికి చెందిన కొంతం చందు ఇటీవల ప్రమాదానికి గురై హైద్రాబాద్ లోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు అధిక మొత్తంలో డబ్బులు అవసరం పడగా బాధిత కుటుంబానికి అండగా మేమున్నామని నగేపల్లి ఏ బ్లాక్ యువత వైద్య ఖర్చులకు తమ వంతు సహాయంగా శనివారం కొంతం చందు తల్లీ కొంతం వనిత పరమాశించి 16000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం. చందు వైద్యం కోసం కష్టానికి సహాయంగా స్పందించిన ఏ బ్లాక్ యువతకి తల్లి వనిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందుల సోమశంకర్, ఎర్రం శంకర్, చింతం మహేందర్ ,మొల్లు రాజు, జక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని పరిశీలించిన ఏవో




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో శనివారం ఫార్మర్ రిజిస్ట్రీ రైతు నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర పథకాలు అందడానికి, మద్దతు ధర కోసం, సబ్సిడీ కొరకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు .ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులకు భవిష్యత్తులో పీఎం కిసాన్ నిధులు వేచి అవకాశం లేదు అని తెలిపారు .ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయినా మొబైల్ నెంబర్తో సమీపంలో ఉన్న మీ సేవ కేంద్రాన్ని కానీ వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రైతు నమోదులో ఏ ఈ వో మౌనిక, వార్డ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ ను ఆహ్వానించిన ఆర్యవైశ్య నాయకులు...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10/ వైరా (అక్షరం న్యూస్)

11వ తేదీ వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ముగ్గుల పోటీలకు వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ ను

వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు వైరా వాసవి కళ్యాణమండపం చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా వైరా ఏసిపి కార్యాలయంలో వసుంధర యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఆహ్వానించారు..అంతేకాకుండా వైరా సీఐ కార్యాలయంలో వైరా సీఐ వెంకట ప్రసాద్ తో పాటు వైరా పోలీస్ స్టేషన్లో వైరా ఎస్సై పుష్పాల రామారావును సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**నేలపట్ల ప్రజాప్రతినిధులకు తుంబూరు దయాకర్‌రెడ్డి దిశానిర్దేశం**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

ఖమ్మం : ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచ్ నూకల శోభన్‌బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్‌రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్‌బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర్ణచంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జనవరి 10: మండలంలోని అశ్వరావుపల్లి ఆటోయూనియన్ అధ్యక్షులు కుర్ర పెద్ద శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయనపదవ రోజున రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల ఆటో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యూనియన్ నాయకులు శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయంగా రూ.20,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాస్, కార్యదర్శి పరశురాములు, సీఐటీయూ మండల కన్వీనర్ పొదల నాగరాజు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు బైరపాక నరసింగరావు, బోయిని యాదగిరి, రొయ్యల కమలాకర్, పొనగంటి యాదగిరి, ఎండీ సికిందర్, సుమన్, లక్ష్మనారాయణ, అమృతం, యాదగిరి, పరశురాములు, కనకరాజు, లింగం, నవీన్, అశోకు, ప్రశాంత్, దిలీప్, అరుణ్ పాల్గొన్నారు.

## గుత్తి కోయలకు నూతన వస్త్రాలు,బియ్యం పంపిణి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

షిలోహు స్తుతి ఆరాధన గాస్పల్ సొసైటీ వైరా (సోమవరం) వారి ఆధ్వర్యంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో అటవీ ప్రాంతంలో గల పాలకోయగూడెం గ్రామంలో 150 మంది గుత్తి కోయలకు నూతన వస్త్రాలు, చీరలు,షర్ట్స్, పిల్లలకు పంజాబీ డ్రస్సులు, టవల్స్,ఆట వస్తువులు, బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీదలను కటాక్షంచువాడు ధన్యుడని సమాజంలో ఎంతో మంది బీదలు ఉన్నారని ప్రతి ఒక్కరు అలాంటి వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ రామగుండంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌టీపీసీ కాంట్రాక్ట్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.డ్రైవర్లకు కనీస వేతనాల అమలు, పని గంటల నియంత్రణ, ఉద్యోగ భద్రత, సంక్షమ సదుపాయాల కల్పన వంటి అంశాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర కార్మిక చట్టాలు, కేంద్ర కార్మిక కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు.ఇటీవల జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం లేదని, దీని వల్ల కాంట్రాక్ట్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ నాయకులు వివరించారు. డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం, ఎన్‌టీపీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరారు. కొందరు ఓనర్లు డ్రైవర్లను ఇష్టం వచ్చినట్టుగా చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారని వారు పేర్కొన్నారు. కొందరు వేతన సవరణ అమలు చేయాలని చూస్తుండగా కొందరు చేయడం లేదని వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పందిస్తూ, కాంట్రాక్ట్ డ్రైవర్ల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలి - వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు చేయాలి ఆత్రం సుగుణక్క.



కుమ్రంభీం ఆసిఫాబాద్ / ఆసిఫాబాద్ / జనవరి 10/ అక్షరం న్యూస్ –

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యథావిధిగా పునరుద్ధరించాలని, పేదల పొట్టకొట్టేలా తీసుకువచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, కూలీలు, మరియు రైతుల జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాలు ప్రజావ్యతిరేకమని, వీటివల్ల కోట్లాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీబీజీ రామ్‌జీ చట్టం ద్వారా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రం అడుగులు వేస్తోందని ఆమె ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకుంటే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగతో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి తోటే పట్టణ అభివృద్ధి

- నాయిని చెరువు తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బిజెపి నాంది
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 10/అక్షరం న్యూస్:



భారతీయ జనతా పార్టీ (బిజెపి) జమ్మికుంట పట్టణ అభివృద్ధికై, నాయిని చెరువు రిజర్వాయర్ కోసం అనేక ఉద్యమాలు చేసి అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మేడలు వంచి అభివృద్ధి సాధించడంలో బిజెపి పార్టీ మొదటి వరుసలో ఉందని పట్టణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూపట్టణంలోని నాయిని చెరువు 290 ఎకరాలు ఉన్నప్పటికీ, రిజర్వాయర్ పేరుతో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ఇటు పట్టణ ప్రజల కు అహ్లాదకరమైన వాతావరణ ఉండేలా పార్కు, వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, చెరువు లోపల బోటింగ్ తో పాటు ఆబాధి జమ్మికుంట , మాచనపల్లి, మోత్కులగూడెం తోపాటు పట్టణ ప్రజలకు వ్యవసాయలకు సమృద్ధిగా పంటలు పండించే విధంగా నీరు నిల్వ ఉండేలా తయారు చేసి అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతో బిజెపి పార్టీ పనిచేస్తుందని ఆకుల రాజేందర్ అన్నారు.అదే స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో నాయిని చెరువుని పర్యాటక కేంద్రంగా మారుస్తూ, బోటింగ్ (పడవలో ప్రయాణం చేసే విధంగా) ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఆకుల రాజేందర్ అన్నారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 10/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం గురువారం రోజున మృతిచెందగా శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాజీ కౌన్సిలర్ సారంగం సగృహానికి వెళ్లి తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మీరు ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ప్రణవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్లతో సమావేశం

- గ్రామాల్లో శాంతిభద్రతలకే ప్రాధాన్యం ఇవ్వాలి.
- జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మనారాయణ



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 10/అక్షరం న్యూస్:

గ్రామాల్లో శాంతిభద్రతలే ప్రాధాన్యంగా నూతన ప్రజా ప్రతినిధులు పనిచేయాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మనారాయణ అన్నారు. శనివారం రోజున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో గ్రామాలను పరిపాలన చేయాలని సర్పంచ్ లకు సూచించారు. గ్రామాల్లో రోడ్డు భద్రత, సీసీ కెమెరా ఏర్పాటు, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాలు మాదకద్రవ్యాల నియంత్రణ పైన ప్రజలకు అవగాహన కల్పించడంలో సర్పంచ్ లు ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్టపరమైన పరిధిలో సమస్యలను పరిష్కరించే దిశగా సర్పంచులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండలంలోని గ్రామాల సర్పంచులు మండల ఎమ్మార్వో డి .రాజమల్లు, ఎస్సై క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖని సంజయ్ నగర్ లో గుండెపోటుతో మహిళ మృతి





- ఆమె నూత్రాలను దానం చేసిన కుటుంబం
- ఇద్దరు అంధులకు వెలుగులు
- విషాదంలోనూ స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గుండెపోటుతో ఓ మహిళ అకాలంగా మృతి చెందినా.. ఆమె కుటుంబం తీసుకున్న గొప్ప నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నిండాయి. విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన ఈ ఘటన గోదావరిఖని సంజయ్‌నగర్‌లోశనివారం చోటుచేసుకుంది.గోదావరిఖని సంజయ్‌నగర్‌కు చెందిన రామంచ సంధ్యారాణి (34) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన సంధ్యారాణి ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సింగరేణి సంస్థలోని ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్ గా ఆమె భర్త తిరుపతి పనిచేస్తున్నాడు. భార్యను కోల్పోయిన దుఃఖంలో ఉన్న తిరుపతికి, సంధ్యారాణి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేవస్ వాసు అవగాహన కల్పించారు. సమాజ హితం కోసం తన భార్య చూపు మరొకరిలో సజీవంగా నిలవాలని భావించిన తిరుపతి, కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానానికి ముందుకు వచ్చాడు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సంధ్యారాణి కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాత సంధ్యారాణికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. నేత్రదానానికి అంగీకరించి ఆదర్శంగా నిలిచిన తిరుపతి, కుటుంబ సభ్యులు, బంధువులను రామగుండం, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, సానా రామకృష్ణారెడ్డి, ఎన్.శంకర్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, అనంతరాములు, కవిత, తాడబోయిన రాములు, రఘురామ్, నూతి సురేష్ కుమార్ తదితరులు అభినందించారు. వారి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన ఈ కుటుంబ నిర్ణయం పలువురికి స్ఫూర్తిగా నిలిచింది.

# ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిఅర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.ఏదులాపురం మున్సిపాలిటీనీ సంవత్సర కాలంలో మోడల్ గా తీర్చిదిద్దుతాం..ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంత్రివర్యులు, శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

అలాగే నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు.

20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు.

గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అబశ్రీశ్రీ

పేదల సంక్షమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి.**

**ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మి.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 10/ అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.



## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే క డియం శ్రీహరి**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/(అక్షరం న్యూస్) జనవరి 10:

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 8ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలను ఘనంగా నిర్వహించాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.నియోజకవర్గ పరిధిలో జాతరల నిర్వహణకు 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతీ జాతరకు తహసీల్దార్ ఇంచార్జ్ గా విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల అధికారులతో పాటు జాతర కమిటీ చైర్మన్లు, సర్పంచులుతో కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు, ఈనెల 12 ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి 13వ తేదీన కలెక్టర్ కు అందించాలని సూచించారు. జాతరలో 24గంటలు విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతర ప్రాంతాలలో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పుప్పాల రాములు, ఉపాధ్యక్షులుగా బోనాల రాజు, కోశాధికారిగా మార్కొండ అనిల్, కార్యదర్శిగా పుల్లెల సంపత్, డైరెక్టర్లుగా పుప్పాల శ్రీనివాస్, హరి సంపత్, చెట్టి మునేందర్, బోనాల వీరస్వామి, పొనుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

**మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు .**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 10 / అక్షరం న్యూస్ -:

సంక్రాంతి ధార్మిక పండుగ మాత్రమే కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక భద్రాద్రి కొత్త గూడెం జిల్లా రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పై వాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు.రైతులు సంతోషం గా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని , అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలి అని కోరారు. మన సంతోష సమయంలో మనకు అన్నం పెట్టే రైతన్నను జ్ఞాపకం చేసుకోవాలని, వీలైతే ఒక్కరి కన్న సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు ఇంగ్లీష హిందీ భాషల్లో రైతు గొప్పదనాన్ని, పండుగ విశిష్టత లను, తెలుపుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయురాళ్ళు లక్ష్మీ ప్రసన్న, నీలా, అనితా, సరస్వతీ శిరీషా నసరత్ , నాజియా, సల్మా, జేఫీషా, లతీఫా, ఖాజా. తదితరులు పాల్గొన్నారు.

## 12న వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

**టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల కసరత్తు



మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి / జనవరి 10 /అక్షరం న్యూస్ –

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు బెల్లంపల్లిలో అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పోలీస్ మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సీఐ కే.శ్రీనివాసరావు కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. ప్రతి పోలింగ్ కేంద్రంలో ‘అస్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్’ కచ్చితంగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, నీడ, బెంచీలు, మరియు మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. ముఖ్యంగా దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ర్యాంప్‌ల స్థితిగతులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ.. సమస్యాత్మక మరియు క్లిష్టమైన ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్రాల వద్ద పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి మరమ్మతులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి లక్ష్యాల సాధనకు అంకితభావంతో కృషి చేయాలి

**మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో డైరెక్టర్ (పిపి) కె.వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన.**

**రైల్వే సైడింగ్, కొత్త ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష.**





మంచిర్యాల జిల్లా /మందమర్రి,బెల్లంపల్లి ఏరియా /జనవరి 10 /అక్షరం న్యూస్ –

సింగరేణి సంస్థ నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మరియు బెల్లంపల్లి ఏరియాల్లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మందమర్రిలో రైల్వే సైడింగ్ పరిశీలన:

తొలుత మందమర్రి ఏరియాకు చేరుకున్న డైరెక్టర్, జీఎం ఎన్.రాధాకృష్ణతో కలిసి కేకే ఓపెన్ కాస్ట్ పరిధిలో జరుగుతున్న రైల్వే సైడింగ్ పనులను తనిఖీ చేశారు. బొగ్గు రవాణాకు కీలకమైన ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లక్ష్యాలను అధిగమించినప్పుడే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బెల్లంపల్లి ఏరియాకు పూర్వవైభవం:అనంతరం బెల్లంపల్లి ఏరియాలో పర్యటించిన డైరెక్టర్, అక్కడ జీఎం ఎం.విజయభాస్కర్ రెడ్డితో కలిసి సమీ సమావేశం నిర్వహించారు. ఖైరీగుడ గని ఉత్పత్తిపై చర్చించడంతో పాటు, ప్రతిపాదిత గోలేటి, ఎంవీకే మెగా ఓపెన్ కాస్ట్ గనుల సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త గనులు ప్రారంభమైతే బెల్లంపల్లి ఏరియాకు పూర్వవైభవం వస్తుందని, ఈ ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు.మాదారం టౌన్ షిప్,3వ ఇంక్లైన్ ప్రాంతాలను సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఏరియా అధికారులు రాజమల్లు, కృష్ణమూర్తి, శ్రీధర్, సాగర్, రజినీకాంత్, నాగరాజు, మహేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా!



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 10 / అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజును జిఎం ఆఫీస్ నందు కలిసి కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కోరడమైనది, అలాగే కొంత కాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని, ఈ యొక్క సమస్యల్ని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ కు తెలియజేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమస్యలపై స్పందించిన జనరల్ మేనేజర్ పై అధికారులతో మాట్లాడి త్వరగా ఇచ్చే విధంగా చూస్తానని తెలపడం జరిగింది.

# జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

**అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారం వాస్తవం కాదు..**

**గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ల మంజూరు..**

**ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి..**

**జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం..**

**జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తాం...**

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం..**

**14 జర్నలిస్టు సంఘాలతో సమావేశం నిర్వహించిన...**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

హైదరాబాద్– జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి

ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు. జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో

14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాక్ష్మయ పద్దతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.

మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు.

తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని , దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామనిక్రీడా, సాంస్క ృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.





దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం....

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రిగారు స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు.

సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు-2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**హైదరాబాద్ బీట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్ లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరం న్యూస్)

ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్మాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 (ూూూ) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎల(క్టానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది.దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.



## నేను డాక్టర్ని..సిస్టర్ను కాను

**విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై**



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## నారీనారీ నడుమ మురారీ వీడియో సాంగ్ విడుదల

ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయనున్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.

## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్



ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్?లో ముంబయి తొలుత బ్యాటింగ్?కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్?లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్?గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్?ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్?గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్?ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్?గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్?లో నాట్ సీవర్ టాప్?లో ఉంది. ఆమె 30 మ్యాచ్?ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్? మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్? కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్?లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్?లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్?లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం.

# పనికి ఆహార పథకంలో మహాత్మా గాంధీ పేరుని తొలగించడం హేయమైనా చర్య

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్.**



వరంగల్ జిల్లా / వరంగల్ / జనవరి 10 / అక్షరం న్యూస్ –: శనివారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనికి ఆహార పథకంలో మహాత్మా గాంధీ పేరు ను తొలగించి జీ రాం జీ పథకం గా పేరు మార్చడం హేయమైన చర్య అని అన్నారు. ఈ పథకం లో సవర్ణల పేరుతో ఈ పథకం పై ఆధారపడ్డ పేద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కులను కాలరాస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగినది అని గతంలో పనికి ఆహార పథకం గ్రామ పరిధిలోని గ్రామ కమిటీ తీర్మాన తీర్మానం ద్వారా పనులను చేసుకునేవారు కానీ కొత్త చట్టంలో పనిని ప్రభుత్వమే నిర్ణయిస్తది అని మరి ముఖ్యంగా గతంలో






కాంగ్రెస్ పరిపాలనలో పని దినములు వంద రోజులుగా ఉండే వాటిని 125 రోజులకు పెంచడం అని చెప్పుకుంటూ నే 75 రోజులు కేంద్రం నిధులతో చేయాలి 50 రోజులు రాష్ట్రంలో సర్కారు నిధులతో చేయాలి అనే కొత్త చట్టంలో తీసుకురావడం జరిగినది అని అన్నారు. రా(ష్టాల పరిస్థితి దయనియంగా ఉన్న కేంద్రంలోని సర్కారు 75 రోజుల నుండి 60 రోజులు మాత్రమే తమకు నచ్చినపుడు పనిని కల్పిస్తానని చెప్పి చట్టం చేయడం జరిగినది అని అన్నారు . వీటన్నిటిని పరిగణంలోకి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ గతంలో సోనియా గాంధీ నేతృత్వంలో మెదక్ జిల్లాలో ఆలోచన చేసి నంతపూర్ లో దీనిని ప్రారంభం చేసి భారతదేశ మొత్తానికి ఆదర్శవంతమైన ఒక పథకంలో రూపొందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీగా మన్నలలు పొందింది ఎందుకంటే గ్రామ ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయి ఈ దేశంలో పనికి ఆహార పథకం ద్వారా ఎన్నో కుటుంబా లలో వెలుగులు నింపేది అలాంటి ఈ చట్టమును తుంగలో తొక్కే విధంగా కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా చట్టంలో మార్పులు తీసుకురావడం జరిగినది అని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామాన సభలు పెట్టి నిరసనలు తెలుపుతూ ఈ చట్టంకు వ్యతిరేకంగా తీర్మానం చేయాల్సిన అవసరం ఉందని ఇట్టి కార్యక్రమమును ఈనెల 20 నుండి 30 వరకు ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తీర్మానాలు చేస్తామని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన మహాత్మా గాంధీ పేరు తో పనికి ఆహార పథకమును మళ్లీ ప్రజల్లోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలైన చర్యలు చేపడుతుందని చెప్పి పత్రిక ద్వారా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం మాధవ రెడ్డి. గీసుకొండ శ్రీనివాస్, పర్వతగిరి జాటోత్ శ్రీను, వర్ధన్నపేట ఎద్దు సత్యం, కిలా వరంగల్ ప్రకాష్. మండల అధ్యక్షులతో పాటు డివిజన్ కార్పొరేటర్ జన్ను శిబా అనిల్ వర్ధన్నపేట మహిళా అధ్యక్షురాలు మరియు గిన్నారం రాజు రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ కోదాటి అనిల్.అధికార ప్రతినిధి. ఆరేళ్ల రవి మహమూద్ పాషా , కుద్దుస్. జావిద్ అయితా క్రాంతి. తదితరులు పాల్గొన్నారు.



# చివరి 4 బంతుల్లో మ్యాజిక్



**మొదటి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బోణీ**



మొదటి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బోణీ కొట్టింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించింది. 155 పరుగులు లక్ష్యన్ని సాధించేందుకు బరిలోకి దిగిన స్మృతి మంధానా, గ్రేస్ హారిస్ దూకుడుగా ఆడారు. కానీ వరుసగా వికెట్లు పతనంతో ముంబై ఇండియన్స్ పైచేయి సాధించింది. చివరి ఓవర్ వరకు మ్యాచ్ వచ్చింది. ఆఖరి ఓవర్‌లో బెంగళూరు విజయం సాధించాలి అంటే 18 పరుగులు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని నదీన్ డి క్లర్క్ సునాయాసంగా కొట్టేసింది. ఆటను పూర్తిగా మార్చేసింది. అయితే, ఇది కేవలం 4 బంతుల కథ కాదు, నదీన్ డి క్లర్క్ మొత్తం మ్యాచ్‌లో బాగా బ్యాటింగ్ చేసి, విజయవంతమైన ఫోర్ కొట్టడానికి ముందు అర్ధ సెంచరీ పూర్తి చేసింది. ఒక వైపు వికెట్లు పడుతున్నా, క్లర్క్ తెలివిగా ఆడుతూ జట్టును లక్ష్యనికి చేరువ చేసింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయానికి 6 బంతుల్లో 18 పరుగులు కావాలి. ప్రేమా రావత్ నాన్ స్ట్రైక్‌లో ఉండగా, నదీన్ డి క్లర్క్ మొదటి 2 బంతుల్లో సింగిల్స్ తీసుకోలేదు. నటాలీ స్కీవర్-బ్రంట్ వేసిన ఈ ఓవర్ మూడో బంతికి ఆమె అద్భుతమైన సిక్స్ కొట్టింది. నాల్గో బంతికి ఫోర్ కొట్టి అర్ధ సెంచరీ పూర్తి చేసింది. నదీన్ ఐదో బంతికి కూడా సిక్స్ కొట్టింది, ఆ తర్వాత చివరి బంతికి గెలవడానికి 2 పరుగులు కావాలి. ఆమె చివరి బంతికి ఫోర్ కొట్టి గెలిపించింది. ఆమె 44 బంతుల్లో 63 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆమె 2 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టింది. గత 3 సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముంబై ఇండియన్స్‌ను సీజన్ మొదటి మ్యాచ్‌లో ఓడించడం ఇదే మొదటిసారి. ణ్ పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ముంబై మొదట బ్యాటింగ్ చేసి 154 పరుగులు చేసింది.లక్ష్యన్ని ఛేదించే క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ ఓపెనింగ్ జోడీ (స్మృతి, గ్రేస్ హ్యారీ) 40 పరుగులు జోడించారు, కానీ ఈ జోడీ విడిపోయాక =జదీ వికెట్లు వరుసగా పడిపోయాయి. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు నదీన్ ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో నదీన్ డి క్లర్క్ (63) అర్ధ సెంచరీతో అదరగొట్టింది. అరుంధతి రెడ్డి (20), ప్రేమా రావత్ (8) చేసిన పరుగులు తక్కువే కానీ వాళు నదీన్‌కు మంచి సహకారం అందించారు. అందుకే వారి ఇన్నింగ్స్ కూడా జట్టు విజయానికి ఉపయోగపడిందని చెప్పవచ్చు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609